దసరాతో వెలుగులు నిండాలి

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): దసరా పండుగతో అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ప్రకటన చేశారు.

నేడు నలుగురు మంత్రుల రాక

అశ్వారావుపేట, అక్టోబర్ 11: స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రోడ్లు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభిస్తారు. ఆ తర్వాత, ఆయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఉంటుంది. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్‌ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 11: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం కలుగుతున్నది. భూ సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్)ను 2020 సెప్టెంబర్‌లో తీసుకొచ్చింది. ఇంటి స్థలాలను, భూములను రెగ్యులరైజ్ కోసం పెద్ద సంఖ్యలో ప్రభుత్వానికి ధరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి, నిబంధనల మేరకు ఇంటి స్థలాలను/భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం పూనుకున్నది. అశ్వారావుపేట, పేరాయగూడెం పంచాయతీల్లో దరఖాస్తులను ఎంపీడీవో పి.ప్రవీణ్‌కుమార్, ఎంపీవో ప్రసాదరావు ఆధ్వర్యంలోని ఎనిమిది బృందాలు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించాయి. అశ్వారావుపేటలో 1600, పేరాయగూడెంలో 690 దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన తర్వాత ప్రత్యేక యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేస్తున్నామని ఎంపీడీవో, ఎంపీవో చెప్పారు.

'ఖాళీ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు'

పాల్వంచ రూరల్, అక్టోబర్ 11: టీజీ జెన్‌కోలోని అన్ని జరేటింగ్, హైడల్ స్టేషన్లలో ఓ అండ్ ఎం ఖాళీ పోస్టులను ఉద్యోగోన్నతితో భర్తీ చేసేందుకు శుక్రవారం ఉత్తర్వులు వెలువడినట్లు తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంఘం ప్రాతినిధ్యంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.

16న ఎమ్మార్పీఎస్ సదస్సు

పాల్వంచ రూరల్, ఆక్టోబర్ 11: ఈ నెల 16న నిజామాబాద్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర స్థాయి సదస్సు ఉంటుందని జిల్లా నాయకుడు వంగూరి రామ్మూర్తి చెప్పారు. దీనిని మాదిగలంతా విజయవంతం చేయాలని కోరారు. పాల్వంచలోని కార్యాలయంలో శుక్రవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు కొత్తపల్లి సోమయ్య, చెంగల గురునాథం, కృష్ణ, తిరుపతయ్య, గంగపురి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు కోర్టు భవనం పరిశీలన

మణుగూరు టౌన్, అక్టోబర్ 11: మణుగూరు కోర్టు భవనాన్ని. ఆవరణను, కోళ్లపుంజు వాగును ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు కలిసి శుక్రవారం పరిశీలించారు. కోర్టు వెనుక బాగంలోని ఆక్రమణలను కూడా పరిశీలించారు. కోర్టు భవనంలో మార్పులు-చేర్పులకు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ1.65 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. వీటి వినియోగంపై జిల్లా జడ్జితో చర్చిస్తామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాస్, న్యాయవాదులు విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

మణుగూరు టౌన్, అక్టోబర్ 11: మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రాంగణంలో శాఖ నూతన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఆవరణలో మొక్కలు నాటారు.

పోస్టల్ సేవలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న పోస్టల్ అధికారులు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 11: తపాలా సేవలపై ఆ శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా సబ్ డివిజన్ పరిధిలోని సాటివారిగూడెం, లోతువాగు, చాతకొండ పంచాయతీల్లో శుక్రవారం అవగాహన సమావేశాలను కొత్తగూడెం సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి నిర్వహించారు. పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలను సమగ్రంగా వివరించారు. సిబ్బంది సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ఖమ్మం నగరంలోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు, స్త్రీ/పు, విశ్రాంత ఉద్యోగులు కావలెను. ఇంటి వద్ద ఉంటూ సంపాదించుకునే సువర్ణావకాశం. 9700603643, 7730068211.
NT-338904

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్సెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

దమ్మపేట: నాచారంలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు

అశ్వారావుపేట: అమ్మవారికి పూజలు

అశ్వారావుపేట టౌన్: కుంకుమ పూజలు

పాల్వంచ రూరల్: అమ్మవారి ఊరేగింపు

పాల్వంచ రూరల్: పెద్దమ్మ గుడిలో కలశ పూజ

'మహిషాసుర మర్దిని'గా అమ్మవారు

శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారు శుక్రవారం భక్తులకు మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చారు. మంటపాల్లో అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పాల్వంచ మండలంలోని పెద్దమ్మగుడిలో అమ్మవారికి అర్చకులు అ ష్టోత్తర కలశాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. దమ్మపేట మండలం నాచారం గ్రామంలో జగదాంబ సమేత జయలింగేశ్వరస్వామి ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూజలు చేశారు.

- 'నమస్తే' నెట్‌వర్క్

అశ్వారావుపేట టౌన్: భక్తులకు అన్నదానం

టేకులపల్లి: భక్తుల పూజలు

అశ్వారావుపేట టౌన్: అమ్మవారికి పూజలు

అశ్వారావుపేట: భక్తులకు అన్నదానం

అశ్వారావుపేట రూరల్: అమ్మవారికి పూజలు

'ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర'పై అవగాహన

కొత్తగూడెం సింగరేణి: ఎంపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న డైరెక్టర్

టేకులపల్లి: మాట్లాడుతున్న కోరం కనకయ్య

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 11: సింగరేణి స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి, వివిధ రంగాల్లో విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై ఉద్యోగులందరికీ అవగాహన కల్పించేందుకు కంపెనీలోని అన్ని ఏరియాల్లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కొత్తగూడెం హెడ్డాఫీస్‌లో శుక్రవారం అవగాహన అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటయ్యాయి. అతిథిగా వచ్చిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జీఎం సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పనితీరుతో మరింత అభివృద్ధి

టేకులపల్లి, అక్టోబర్ 11: సింగరేణి కార్మికులు ఎంతగా మెరుగైన పనితీరును ప్రదర్శిస్తే.. సంస్థ అంతగా అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. 'ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర' అంశంపై శుక్రవారం కోయగూడెం ఉపరితల గనిలో జరిగిన అవగాహన కార్యక్రమం ఏరియా జీఎం జాన్ ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోకపోతే కంపెనీ మనుగడ కష్టమవుతుందని అన్నారు. యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, శివ ప్రసాద్, గిరిధరరావు, శ్రీనివాసరావు, సొరబ్ సుమన్, జివి.మోహన్‌రావు బాలాజీనాయుడు, సుధాకర్, మధు, మహేశ్,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

మణుగూరు టౌన్, అక్టోబర్ 11: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక ప్రోత్సాహక బోనస్‌ను సంస్థ చెల్లించింది. దీని కృతజ్ఞతగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును, ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌ను కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం ఆత్మీయంగా సత్కరించారు. సహపంక్తి భోజనాలకు తమను కూడా ఆహ్వానించడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వీరలక్ష్మీ అవతారంలో అమ్మవారు

భద్రాద్రిలో ఎనిమిదో రోజుకు చేరిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

వీరలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్న లక్ష్మీతాయారు అమ్మవారు

భద్రాచలం, అక్టోబర్ 11: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలోని లక్ష్మీతాయారు అమ్మవారు శుక్రవారం వీర లక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రూపంలో ఉన్న అమ్మవారిని ఆరాధిస్తే అన్ని రకాల దుష్టశక్తులు, భయాలు, ఉపద్రవాలు తొలగిపోతాయని నమ్మకం. ఎనిమిదో రోజుకు చేరిన ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సాయంత్రం కుంకుమార్చన నిర్వహించగా.. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం చిత్రకూట మండపం వద్ద రామాయణ పారాయణంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అమ్మవారు నిజరూప(మహాలక్ష్మీ) అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 11: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలో మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం

సాయిబాబా ఆలయానికి రూ.లక్ష విరాళం

ఆలయ అధ్యక్షుడికి రూ. లక్ష అందజేస్తున్న దాతలు

భద్రాచలంలోని సాయిబాబా ఆలయంలో స్వామివారి స్వర్ణ సింహాసనానికి భక్తురాలు పోకూరి పావని తన మాతృమూర్తితో కలిసి రూ.లక్ష ఆలయ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి శుక్రవారం అందజేశారు. విరాళం అందించిన దాతలకు ఆలయ కమిటీ అధ్యక్షులు సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి కుంచాల రమేశ్, సభ్యులు మందరపు నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నా భర్త ఆచూకీ తెలపండి

ముంజ సాయిబాబు

ఆళ్ళపల్లి, అక్టోబర్ 11: నా భర్త ఆచూకీ తెలపండని లక్ష్మీదేవిపల్లి మండలం, కారుకోండ గ్రామానికి చెందిన ముంజ భవాని ఆళ్లపల్లి పోలీస్ స్టేషనలో శుక్రవారం మిస్సింగ్ కేసు పెట్టినట్లు ఎస్సై రతీశ్ తెలిపారు. ఆమె భర్త ముంజ సాయిబాబు కూలీ పని నిమిత్తం ఆళపల్లి మండలం మర్కోడు గ్రామంలో భార్యాభర్తలిద్దరు తాపీమేస్త్రీ పని చేసుకుంటున్నారు. గత నెల 29వ తేదీన తాపీమేస్త్రీ పని ఉందని కారుకోండ రామావరం వెళ్లి రెండు రోజుల్లో వస్తానని చెప్పి వెళ్ళాడు. రెండు రోజుల తర్వాత సాయిబాబుకి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో బంధువుల ఇంట్లో వెతికిన ఆచూకి లభించ లేదు. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్సై రతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో వ్యక్తి మృతదేహం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 11: కాలువలో వ్యక్తి మృతదేహం కనిపించింది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని గొల్లగూడేనికి చెందిన బొల్లి సమ్మయ్య(57), కేటీపీఎస్ ఏడో దశలో జేపీఏగా పనిచేస్తున్నారు. గత నెల 27వ తేదీ నుంచి అతడు కనిపించడం లేదు. తన భర్త కనిపించడం లేదంటూ ఆయన భార్య లక్ష్మి ఈ నెల 7న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణంలోని లారీ ఓనర్స్ హాల్ సమీపంలో గల కాలువలో శుక్రవారం సమ్మయ్య మృతదేహం కనిపించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి

సింగరేణి సీఎండీ బలరాంనాయక్

మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాంనాయక్

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 11: సింగరేణి సంస్థ బొగ్గుతో పాటు, ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ బలరాంనాయక్ తెలిపారు. శుక్రవారం రాత్రి 'ఉజ్వల సింగరేణి- ఉద్యోగుల పాత్ర'పై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చాలా దేశాల్లో బొగ్గును వెలికి తీయడాన్ని నిలిపి వేస్తున్నారని, భవిష్యత్‌లో బొగ్గు నిల్వలు అడుగంటే ప్రభావం ఉన్నందున సింగరేణి సంస్థ బొగ్గునే కాకుండా ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎందరో ఉద్యగులు కింది స్థాయి నుంచి వచ్చి సింగరేణిలో ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. సింగరేణి కార్మికులు సంస్థ ఎదిగితేనే మన మనుగడతో పాటు, విలువ ఉంటుందని గుర్తించాలన్నారు. సింగరేణి సంస్థ వందేళ్లకు సరిపడా ప్రణాళికతో ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సత్తుపల్లి బొగ్గు లారీ లోడింగ్‌లకు సరిపడా బొగ్గు రవాణాకు ఇస్తామని, 40 వేల మొక్కలను అందిస్తామని అన్నారు. జీఎం కార్యాలయాన్ని రెండు, మూడు నెలల్లో పనులు పూర్తి చేసి కార్మికులకు అందుబాటులో ఉండడమే కాకుండా ప్రత్యేకంగా జీఎంను ఇస్తామన్నారు. ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, పర్యావరణ పరిరక్షణతో పాటు, మొక్కలు ఇవ్వడమే కాకుండా బొగ్గు లోడింగ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. సదస్సులో జీఎం షాలెంరాజు, పీవోలు ప్రహ్లాద్, నర్సింహారావు, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ రజాక్, డాక్టర్ మట్టా దయానంద్, తోట సుజలరాణి, దోమ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

డీడీవోగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సంఘమిత్ర

ఆళ్లపల్లి, అక్టోబర్ 11: స్థానిక పీహెచ్‌సీలో వైద్యురాలిగా విధులు నిర్వహిస్తున్న సంఘమిత్ర జిల్లా ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు పీహెచ్‌సీ డీడీవోగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 108 సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు రావణ దహనం

చర్ల, అక్టోబరు 11: శ్రీ దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా చర్లలో తొలిసారిగా రావణ దహనం కార్యక్రమాన్ని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. పాతచర్ల గడీకోట మైదానంలో దహనం జరుపనున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు అభినందనలు

నియామక పత్రాలు అందజేస్తున్న హతీరామ్

ఆళ్లపల్లి, అక్టోబర్ 11: ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని బోడాయికుంట గ్రామానికి చెందిన సూతారి విజయ్, పాతూరు గ్రామానికి చెందిన కొమరం ధనలక్ష్మి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతీరామ్ నియమక పత్రాలు అందజేసి అభినందించారు.

గీత కార్మికులకు కిట్లు అందజేత

రక్షణ కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 11: గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ కిట్లను శిక్షణ పూర్తిచేసుకున్న 25 మంది అందుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సహాయ ఉపకరణాలకు ఎంపిక శిబిరం

ఎంపిక శిబిరంలో దివ్యాంగులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 11: దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఐడీవోసీలో శుక్రవారం ఎంపిక శిబిరం ఏర్పాటైంది. ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఇది ఏర్పాటైంది.

లారీ ఓనర్ల సమస్యలను పరిష్కరించాలి

సత్తుపల్లిటౌన్, అక్టోబర్11: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట మండలం గండుగలపల్లిలో సత్తుపల్లి లారీ ఓవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిసి లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. భవిష్యత్‌లో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలో జరిగే హనుమాన్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు మంత్రి తుమ్మలను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు 'నామా' దసరా శుభాకాంక్షలు

ఖమ్మం, అక్టోబర్ 11 : విజయదశమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దసరా పండుగను మన సంస్కృతి, సంప్రదాయాల పరంగా అత్యంత ప్రత్యేకంగా భావిస్తారని, చెడుపై మంచి విజయం సాధించిన చిరస్మరణీయ ఘట్టానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. జమ్మిపూజ, శమిపూజతోపాటు శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంత ప్రత్యేకతన్నారు. దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ కొత్త ఆశలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.